లొడ లొడ వాగేటి నోరు
ఓటర్ల మెప్పు పొందలేరు
జోరందుకున్న కారు

అందుకోలేక చెయ్యి బేజారు
రేసు నుంచి కమలం పరారు
బీఆర్ఎస్సే గెలుస్తుంది పోరు

-నమిలకొండ నాగేశ్వరరావు

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• దారేది నారాయణా...



పాలకులు కండ్లకు గంతలు కట్టుకుంటే... రహదారులపై గుంతలు ఉండకేం చేస్తాయి! ఆనాటి నిర్లక్ష్య పాలనకు ప్రత్యక్ష ఉదాహరణ ఈ చిత్తరువు. నిలువెత్తు లోతులను భారీ లారీ సైతం భయంగా దాటాల్సిందే! ఇక సాధారణ ప్రయాణికులకు దినదిన గండమే! అత్యవసర పరిస్థితుల్లో ఈ దారిలో వెళ్లాల్సి వస్తే దేవుడిపై భారం వేసేవాళ్లు ఆదిలాబాద్ ఆదివాసీలు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం భోరజ్ గ్రామం నుంచి బేల మండలం శంకర్‌గూడ (మహారాష్ట్ర సరిహద్దు) కు వెళ్లే జాతీయ రహదారి 375 దుస్థితి ఇదిగో ఇలా ఉండేది.

• అద్దాల తోవాయెనా...



వడ్డించేవాడు మనవాడయితే నగరం నడిబొడ్డున మాత్రమే కాదు, మారుమూల కుగ్రామంలోనూ అభివృద్ధి అప్రతిహతంగా సాగుతుందనడానికి ఈ చిత్రం సాక్ష్యం. స్వరాష్ట్ర సాధనలో మా దారి రహదారి అని దూసుకుపోయిన గులాబీ నేత.. తెలంగాణలోని దారులన్నిటినీ అద్దాల్లా తీర్చిదిద్దారు. దశాబ్దాలుగా రాళ్లబాటలో నడిచిన పల్లెవాసులకు రాచబాటను కానుకగా ఇచ్చారు. ఇప్పుడు జైనథ్, బేల మండల వాసులు మహారాష్ట్రకు దర్జాగా రాకపోకలు సాగిస్తున్నారు. 15 గ్రామాల పరిధిలోని 32 కిలోమీటర్ల దారిని రూ.47 కోట్లతో అభివృద్ధి చేశారు.

---

విద్యాధికుడు..

ద లీడర్..

# ప్రజా సేవకుడు

## లాయర్ టు పొలిటీషియన్

### ప్రజా సేవలో కాలేరుతో పోటీకి ఎవరూ రాలేరు

### శరవేగంగా అంబర్‌పేట అభివృద్ధి

ఆయన విద్యాధికుడు. ఢిల్లీ వర్సిటీలో న్యాయ విద్యను అభ్యసించారు. న్యాయవాదిగా ఎంతో మందికి సేవలందించారు. ఉద్యమ సమయంలో అడ్వకేట్ జేఏసీలో కీలక భూమిక పోషించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్‌లో పనిచేశారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చారు. కార్పొరేటర్‌గా పోటీచేసి విజయం సాధించారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందారు. బీఆర్ఎస్ తరపున అంబర్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ జనం గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు కాలేరు వెంకటేశ్.



అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేశ్ గోల్నాకలో జన్మించారు. ఆయన క్రిమినల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఉద్యమ సమయంలో బీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా నిలిచారు. గోల్నాక కార్పొరేటర్‌గా పోటీచేసి గెలిచారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌లో చేరారు. నిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న ఆయనకు 2018 అంబర్‌పేట టికెట్ లభించింది. బీజేపీ నేత కిషన్‌రెడ్డిపై పోటీచేసి విజయం సాధించారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తున్నారు.

**సేవలో సాటిలేరు...**

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్పొరేటర్ స్థాయి నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. కరోనా సమయంలో రోగులకు ప్రత్యేకంగా కేంద్రాన్ని తెరిచి పౌష్టికాహారం అందజేశారు. ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచారు. ఇంటింటికీ వెళ్లి నిత్యావసర సరుకులు, మందులు అందజేశారు. చనిపోయిన పేదల అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం చేశారు. బస్తీల్లో మంచినీటి సమస్యను తీర్చడానికి సొంత డబ్బులతో బోర్లు వేయించారు. దేవాలయాల్లో అర్చకులకు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం, పుస్తకాలకు డబ్బులు అందజేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో ఒకడిగా మెదులుతున్నారు.

**అభివృద్ధిలో తనదైన ముద్ర..**

కాలేరు వెంకటేశ్ అంబర్‌పేట ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనేక సమస్యలకు పరిష్కారం చూపారు. బస్తీల్లో సమస్యలు పరిష్కరించారు. రవాణా సదుపాయాలు మెరుగుపర్చడానికి అలీకేఫ్ చౌరస్తా మీదుగా 120 ఫీట్ల రోడ్డును వేయించారు. అనేక ప్రాంతాల్లో బీటీ, సీసీ, వీడీసీసీ రోడ్లను నిర్మించారు. కోట్లాది రూపాయలతో పార్కులను అభివృద్ధి చేశారు. మోహినీచెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో బ్రిడ్జిలను నిర్మిస్తున్నారు. త్వరలోనే ట్రాఫిక్ చిక్కులు తొలగనున్నాయి. బస్తీలలో మురుగు పారకుండా డ్రైనేజీ పైప్‌లైన్లు వేయించారు. వరదలొచ్చినప్పుడు ఇక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవించే పరిస్థితి ఉండేది. ఈ సమస్యకు పరిష్కారం చూపారు ఎమ్మెల్యే కాలేరు. ఫీవర్ హాస్పిటల్ ఎదురుగా రిటెయినింగ్ వాల్‌ను నిర్మించారు. మోహినీచెరువు, పటేల్‌నగర్, ప్రేమ్‌నగర్, బాపునగర్ ప్రాంతాల్లో నాలా పనులు చేపట్టారు. వానలు కురిసినపుడు వాటర్ లాగింగ్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ అయిదేళ్లలో నియోజకవర్గ రూపురేఖలే మారిపోయాయి.



---

# పాలమూరు.. ప్రగతి పరుగు

## ఏదేండ్లలో మారిన రూపురేఖలు.. ధాన్యాగారంగా మారిన వలసల జిల్లా

కృష్ణా, తుంగభద్ర, భీమా నదులు ఉన్నా సాగునీరు లేక నెర్రెలు వారిన నేలలు. పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోయే జనం. ఆకలి తీర్చేందుకు అంబలి, గంజి కేంద్రాలే గతి అయిన దౌర్భాగ్యం. గుక్కెడు తాగునీటికి కూడా కటకటలాడిన రోజులు. సర్కారు వైద్యం, విద్య అందక పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి. కనీస మౌలిక వసతులకూ నోచుకోని జనం.. ఇదీ కాంగ్రెస్ పాలనలో పాలమూరు దుస్థితి.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కోనసీమను తలపించే పచ్చటి పొలాలు. గ్రామాల్లో ధాన్యపు రాశులు. వాపస్ వస్తున్న వలసలు పోయిన జనం. విద్య, వైద్యం, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో అగ్రగామిగా ఎదుగుతున్న వైనం. కొత్త జిల్లాల ఏర్పాటుతో చేరువైన పాలన. బీడు భూముల్లో పచ్చదనం పరుచుకున్నది. తాగునీటికి గోస పడ్డ ప్రాంతం ఇవాళ మిగతా జిల్లాలకు గొంతు తడుపుతున్నది. పదేండ్ల కేసీఆర్ పాలనలో పాలమూరు సాధించిన అద్భుత విజయాలు ఇవి.




ఉమ్మడి జిల్లాలో సాగు విస్తీర్ణం
2014లో: 2,28,388 ఎకరాలు..
ఇప్పుడు: 11,00,000 ఎకరాలు

కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు సగంలోనే వదిలేశారు. కేసీఆర్ ప్రభుత్వం రాగానే పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది. జూరాల, శ్రీశైలం బ్యాక్ వాటర్‌పై నిర్మించిన ప్రాజెక్టులను పూర్తి చేసింది. కేసుల చిక్కులను ఛేదించి పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతలను నిర్మించారు. 2,945 చెరువులను పునరుద్ధరించారు. 75 చెక్‌డ్యాంలను నిర్మించారు. దీంతో భూగర్భ జలాలు పెరిగాయి. నెట్టెంపాడు ప్రాజెక్టును పూర్తి చేయడంతో 1.20 లక్షల ఎకరాలకు నీరందుతున్నది. ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు నీరు అందించడానికి తుమ్మిళ్ల లిఫ్ట్ ఏర్పాటు చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పనులను పూర్తి చేశారు.

**అద్దంలా మెరిసిపోతున్న రహదారులు**

కాంగ్రెస్ పాలనలో అధ్వానంగా ఉన్న పాలమూరు రహదారులు కేసీఆర్ హయాంలో అద్దాల్లా మారాయి. మండల కేంద్రాల్లో డబుల్ రోడ్లను, అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేసింది. మహబూబ్‌నగర్ – జడ్చర్ల మధ్య నాలుగు లేన్ల రహదారిని విస్తరించారు. బైపాస్ రోడ్డు పూర్తయ్యింది. రూ.192 కోట్లతో మండల కేంద్రాల నుంచి మహబూబ్‌నగర్‌కు ఉన్న 129 కి.మీ.ల సింగిల్ రోడ్లను, డబుల్ రోడ్లుగా చేశారు. దేవరకద్ర ఆర్వోబీ, బాలానగర్ నుంచి గంగాపూర్ వరకు రహదారిని విస్తరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 542 కి.మీల కొత్త రహదారులు వేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో రహదారిని వెడల్పు చేసి ఫోర్‌లేన్‌గా మార్చారు. వనపర్తి జిల్లాలో 64 రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.

**• తాగునీటి కష్టాలకు చెక్**

ఉమ్మడి పాలమూరు చెంతనే కృష్ణ, తుంగభద్ర, భీమా నదులు పారుతున్నా గతంలో గుక్కెడు తాగునీళ్లకూ ఇక్కడి ప్రజలు కష్టాలు పడ్డారు. కలుషిత జలాలు, ఫ్లోరైడ్ నీళ్లు తాగి వ్యాధుల బారిన పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో తాగునీటి కష్టాలకు చెక్ పెడుతూ మిషన్ భగీరథ కింద ఎల్లూరు రిజర్వాయర్‌ను నిర్మించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 877 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నారు. 1,58,134 ఇండ్లకు నల్లా కనెక్షన్ ఇచ్చారు. నారాయణపేట జిల్లాలో 1,166 కిలోమీటర్ల నీటి పైపులను బిగించి 411 గ్రామాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. వనపర్తి జిల్లాలో 237, గద్వాల జిల్లాలో 311, నాగర్‌కర్నూల్ జిల్లాలో 726 గ్రామాలకు సురక్షిత నీటిని అందిస్తున్నారు.

**ఐదు వైద్య కళాశాలలు ఏర్పాటు**

గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లేవారు. నారాయణపేట వాసులు రాయిచూర్, వనపర్తి, గద్వాల జిల్లా వాసులు కర్నూలు దవాఖానలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సి వచ్చేది. కేసీఆర్ ప్రభుత్వంలో ఈ పరిస్థితి మారింది. పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లా దవాఖానలను అప్‌గ్రేడ్ చేశారు. నారాయణపేటలో చిన్నపిల్లల కేర్ యూనిట్‌ను నెలకొల్పారు. వనపర్తి, గద్వాలలో 100 పడకల దవాఖానలను 300 పడకల దవాఖానలుగా అప్‌గ్రేడ్ చేశారు. మదర్ అండ్ హెల్త్ చైల్డ్ సెంటర్, నర్సింగ్ కాలేజీ, క్రిటికల్ కేర్ యూనిట్లు, డయాగ్నొస్టిక్ సెంటర్‌లను ఏర్పాటు చేశారు. అచ్చంపేటలో 100 పడకల దవాఖానను, మహబూబ్‌నగర్ పట్టణంలో వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖానను నిర్మిస్తున్నది. గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా ఉండేది కాదు. ఇప్పుడు ఐదు ఏర్పాటు చేసింది.



**కొత్త విద్యాలయాలకు కేంద్ర బిందువు**

ఈ పదేండ్లలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, గద్వాల, వనపర్తి జిల్లాల్లో కేసీఆర్ ప్రభుత్వం అనేక రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పింది. అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా డిగ్రీ కళాశాలలు మంజూరు చేసింది. గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించింది. డిజిటల్ విద్యాబోధన ప్రవేశపెట్టింది. వనపర్తిలో వ్యవసాయ, మత్స్య కళాశాల, మహబూబ్‌నగర్, వనపర్తిలో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసింది. పాలెంలో వ్యవసాయ కళాశాల, కొల్లాపూర్‌లో హార్టికల్చర్ కాలేజీలను నెలకొల్పింది. 35 కొత్త బీసీ, ఎస్సీ గురుకులాలు మంజూరు చేసింది.

**వలసల జిల్లాకు ఐటీ సొబగులు**


గతంలో ఉన్న ఊళ్లల్లో ఉపాధి లేక ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేసి వలసపోయే దశ నుంచి ఈ పదేండ్లలో ఇతర రాష్ట్రాల కూలీలకు ఉపాధినిచ్చే జిల్లాగా పాలమూరు మారిపోయింది. గతంలో వలసలు పోయిన వాళ్లు మళ్లీ తిరిగి వచ్చి సొంత ఊర్లలో వ్యవసాయం చేసుకుంటున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.40 కోట్లతో ఐటీ హబ్ ఏర్పాటు చేయడంతో సుమారు 12 వందల మంది ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారికి ఐటీ ఉద్యోగాలు లభించాయి. జిల్లాకు పెద్దఎత్తున పరిశ్రమలు వస్తుండటంతో ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. దివిటిపల్లి వద్ద అమరరాజా కంపెనీ కొత్తగా దేశంలోనే తొలిసారిగా రూ.తొమ్మిది వేల కోట్లతో లిథియం అయాన్ గిగా ఫ్యాక్టరీని నిర్మించబోతున్నది.

... నీంకర్ వెంకటేశ్వర్ రావు

---

ఫన్‌టాస్టిక్

# పార్టీ ఏదైనా నేనే సీఎం



**'విజయ అశాంతి గారూ... మీరు మళ్లీ వచ్చారు కదా! ఏమనిపిస్తున్నది?'**

'మళ్లీ మళ్లీ వస్తాను. నా ఇష్టం. నేను చిన్నప్పటి నుంచి కూడా ఇంతే. సినిమాల్లో హీరో గెంతినట్టు రాజకీయాల్లో గెంతడం నాకు బాగా నచ్చిన ఫీట్... నిరంతరం పార్టీల మధ్య ప్రవహిస్తూనే ఉండాలి. అప్పుడే రాజకీయాలు అర్థమవుతాయి.'

**'బాగా చెప్పారు. లలిత జువెలరీ గుండాయన కూడా సరిగ్గా ఇదే చెప్పారు. నాలుగు షాప్స్ తిరిగి ధరలు తెలుసుకోండి. ఆ తరువాతే కొనండి... అంటా రు. మీరు కూడా నాలుగు పార్టీలు తిరిగి ఈ పార్టీలో స్థిరపడ్డారు. ఐతే ఆ గుండాయన నాలుగు షాప్స్ తిరగమంటే మీరు ఒక అడుగు ముందుకు వేసి నాలుగు పార్టీల్లో రెండేసి సార్లు తిరిగారు.'**

'బాగా లెక్క పెట్టారు. ఐతే మీరు అన్న ఒక మాటతో నేను ఏకీభవించను. నాలుగు పార్టీలు తిరిగి ఈ పార్టీలో స్థిరపడ్డారు అన్నారు. ఈ పార్టీలో ఎన్ని రోజులు ఉంటానో నాకే తెలియదు.

**'అంటే... ఇక్కడి నుంచి కూడా!?'**

'ముందే చెప్పాను కదా?

**'పువ్వును విడిచి ఎందుకు బయటకు వచ్చారు?'**

'మీరు అడుగుతున్నది మొదటి సారి విడిచి రావడం గురించా? రెండో సారి గురించా?'

**'రెండోసారి గురించి?'**

'నేను ప్రధాని పదవికి పోటీకి వస్తానేమో అని వాళ్ల భయం. అందుకే దూరం పెడుతున్నారని గ్రహించి బయటకు వచ్చాను.'

**'మీరా... ప్రధానా?... ఆ మధ్య బండిని పార్టీ బండి నుంచి కిందకు తోసేశాక ఓ మహిళా నాయకురాలు ఇలానే అన్నారు. బండికి ప్రమోషన్ ఇచ్చి ప్రధానిని చేయవచ్చు. అందుకే తొలగించారని. ఇప్పుడు మీరూ అలానే...'**

'బండి కన్నా నన్ను ఎక్కువ మంది గుర్తు పడతారు. నన్ను లేడీ అమితాబ్ అనేవారు..

**'అమితాబే రాజకీయాల్లో బోల్తా పడి నా వల్ల కాదు అని చెంపలు వేసుకుని దారికి వచ్చారు. ఇక లేడీ అమితాబ్?'**

'హస్తంలో పీఎం ఛాన్స్ లేదు కదా? మరి?'

**'పీఎం ఛాన్స్ లేకపోతే సీఎంను అవుతాను'**

'హస్తంలో ఐదు రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకున్న అందరికీ సీఎం పోస్ట్ ఆశించే అర్హత ఉంటుంది.

**'హీరోయిన్‌గా నటించేప్పుడు అన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్... ఆ తరువాత ...'**
**'నేను అడిగింది సినిమాల్లో హిట్స్ గురించి కాదు. రాజకీయాల్లో గెలువడం గురించి?'**

'మీరు అడిగాక గుర్తుకు వస్తున్నది. బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చాను. తర్వాత హస్తం మిత్రులతో సొంత పార్టీ పెట్టాను. గులాబీలో చేరాను. టికెట్ ఇచ్చారు. గెలిచాను. బయటకు వచ్చి హస్తంలో చేరాను. మళ్లీ కమలంలో చేరాను. మళ్లీ హస్తంలోకి వచ్చాను.'

**'అంటే గులాబీ వల్ల ఒక్కసారి గెలిచారు. అంతే కదా?'**

'ప్రజలు నన్ను ప్రేమిస్తారు, అభిమానిస్తారు?'

**'కానీ ఓటు మాత్రం వేయరు అంటారు.'**

'కాదు నేను పీఎం, సీఎం పదవులకు పోటీ అని ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ వాళ్లే ఓడిస్తున్నారు అని నా అనుమానం.'

**'తాను సీఎంను అవుతాను అనే భయంతోనే తమ పార్టీ పోటీ చేసేందుకు సింబల్ ఇవ్వడం లేదు అని పాల్ గోల చూస్తున్నట్టుగానే ఉంది, మీ భయం. బయటకు వచ్చి చేసేదేమీ లేదు. అలా భ్రమల్లోనే ఉండండి...'**

▪ మురళి